
మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
మంగళవారం | 11 | ఆగస్టు | 2026 పేజీలు : 10

# ఐటీ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేయాలి



2వ పేజీలో

## ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలో మంజూరైన ఐటీ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో మంజూరైన 27 ఐటీ కంపెనీల ప్రతినిధులతో వర్చువల్‌గా, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతి, వివిధ అనుమతులు, క్లియరెన్సుల జారీ స్థితిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల అమలుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పొందుతూ వెంటనే పనులు ప్రారంభించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు ఏపీఐఐసీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి కంపెనీ ప్రతినిధితో విడివిడిగా మాట్లాడి, ఇంకా పొందాల్సిన అనుమతులు, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించి, అవసరమైన అనుమతులు, క్లియరెన్సులను వేగంగా మంజూరు చేయాలని ఆదేశించారు. అక్టోబర్ నెలలో విశాఖపట్నంలో ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు (రీజినల్ సమ్మిట్) జరగనున్న నేపథ్యంలో, ఈలోగా ప్రాజెక్టుల గ్రౌండింగ్ పనులు పూర్తి చేయడానికి చర్యలు



## సింహాచలంలో భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన హోమం నిర్వహణ

**సింహాచలం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** సింహాచలం కొండపై ఉన్న 'శ్రీ శ్రీ లక్ష్మీ కాంత నాయక్ దాస్డు ధర్మశాల' ఆవరణలో నేడు సుదర్శన హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం 8:00 గంటలకు ప్రారంభమైన ఈ విశేష పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 11:30 నుండి 12:00 గంటల మధ్య పూర్ణాహుతి ఘనంగా జరిగింది. పూర్ణాహుతి అనంతరం విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం 12:30 గంటలకు తీర్థప్రసాదాలు (అన్నప్రసాదం) వితరణ చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ జల్లేపల్లి వెంక ట్రావు, ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, సీతారామాచార్యులు, ఇతరస్త్ర ఆలయ అర్చకులు మరియు సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం, సర్వజన సౌఖ్యాన్ని మరియు భక్తుల శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ సుదర్శన హోమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త మండల సభ్యులు చలుమూరి భారతి, మధుపడ సన్యాసిరావు పలువురు భక్తులు పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు.

## ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా - 2025' విజేత డా. సృజనాదేవి

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు




2వ పేజీలో

**విశాఖపట్నం / విజయవాడ , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** 'ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా - 2025' టైటిల్




## పోలీస్ పిజీఆర్ఎస్ కు 130 ఫిర్యాదులు

**విశాఖపట్నం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 130 ఫిర్యాదుల అందినట్లు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత భాగ్చి, తెలిపారు. ఆయన ప్రత్యక్షముగా నగర పోలీసు సమావేశమందిరం నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 130 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ కి అందజేసినారు.

సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారూ. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# ఐటీ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేయాలి

**ఒకటి తరువాయి** తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే ఐటీ ప్రాజెక్టుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షిస్తున్నారని, కంపెనీల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యర్థనలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దరఖాస్తుదారులు, కంపెనీ ప్రతినిధులతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా విశాఖపట్నాన్ని ఐటీ, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందంజలో నిలపాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆర్డీవో సంగీత్ మాథుర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్.ఎం. సింహాచలం, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, అగ్నిమాపకశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా - 2025' విజేత డా. సృజనాదేవి

**ఒకటి తరువాయి** విజేత, విశాఖపట్నానికి చెందిన ప్రముఖ అనస్థీషియాలజిస్ట్ డా. ఎం. సృజనాదేవి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. జి. లక్ష్మీశ మర్యాదపూర్వకంగా కలిశారు. జైపూర్‌లోని స్టూడియోస్‌లో నిర్వహించిన ఫరెవర్ స్టార్ ఇండియా – మిస్ యూనివర్స్ ఇండియా 2025 గ్రాండ్ ఫినాలేలో దేశవ్యాప్తంగా దాదాపు 10,000 మంది పోటీపడగా, 100 మంది ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. వివిధ రౌండ్లలో ప్రతిభ చూపిన డా. సృజనాదేవి విజేతగా నిలిచి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. ఎండీ పూర్తి చేసి అనస్థీషియాలజిస్ట్‌గా సేవలందిస్తూనే జాతీయ స్థాయి అందాల పోటీలో విజయం సాధించడం విశేషమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో జరిగిన సమావేశంలో డా. సృజనాదేవి తన విజయ ప్రస్థానం, వైద్య వృత్తి, పోటీ అనుభవాలను పంచుకున్నారు. వైద్య రంగంతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించినందుకు కలెక్టర్ ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వైద్య సేవలతో పాటు విభిన్న రంగాల్లో మహిళలు ప్రతిభ చాటవచ్చని డా. సృజనాదేవి విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# ఏపీ జెన్ - జెడ్ వార్

# నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

### డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి : చిన్న శ్రీను



**తగరపువలస , ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ జెన్ –జెడ్ వార్ కార్యక్రమంలో భాగంగా, డీఎస్సీ–-2025 ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ భీమిలి నియోజకవర్గంలో చేపట్టిన నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్ నుంచి నిరసన ర్యాలీ ప్రారంభించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో సమీకరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ర్యాలీని ప్రారంభించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ--2025 నియామకాల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు పోలీసులు విధించిన ఆంక్షలపై చిన్న శ్రీను తీవ్రంగా స్పందించారు. డీఎస్సీ నియామకాలపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నప్పటికీ ప్రభుత్వం సమగ్రంగా స్పందించకుండా నిరసనలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. నియామక ప్రక్రియపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, అవసరమైతే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అర్హత, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు రావాల్సిన చోట ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండకూడదని, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువతలో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన వారిని అడ్డుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు, నియామక ప్రక్రియపై పూర్తి పారదర్శకత వచ్చే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని చిన్న శ్రీను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, నిరుద్యోగ యువత, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

### ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పడు



**భీమునిపట్నం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** మండలం లోని చిప్పాడ, అన్నవరం గ్రామ పంచాయతీలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, భీమిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సరగడ అప్పారావు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గాడు వెంకటప్పుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లల్లో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కూటమి పాలనపై ప్రజల్లో చెరగని నమ్మకం ఉందనడానికి ప్రతి ఇంట లభిస్తున్న విశేష ఆదరణే నిదర్శనమని జడ్పిటిసి గాడు వెంకటప్పుడు స్పష్టం చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ భీమిలి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారని ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను, గూగుల్ వంటి కంపెనీలను భీమిలి నియోజకవర్గానికి తీసుకురావడంలో ఎనలేని కృషి చేస్తున్నారని వెంకటప్పుడు ప్రజలకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, భీమిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సరగడ అప్పారావు, భీమిలి మండలం టిడిపి క్లస్టర్ కో ఇన్చార్జ్ గాడు తాతినాయుడు మరియు స్థానిక బిఎల్ఎలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపూడి రైతు సేవా కేంద్రంలో సమీకృత వ్యవసాయంపై శిక్షణ

### ఎల్నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



**దేవరాపల్లి , ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** దేవరాపల్లి మండలం చింతలపూడి రైతు సేవా కేంద్రం పరిధిలోని కొండకొడాబు గ్రామంలో సోమవారం ఆత్మ అనకాపల్లి సౌజన్యంతో రైతులకు సమీకృత పంటల వ్యవసాయ విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తరపున శాస్త్రవేత్తల బృందం హాజరై రైతులకు అవగాహన కల్పించారు. హాజరైన అధికారులు డాక్టర్ సి. హెచ్. ముకుందరావు, ఏ.డి. ఆర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఏ.ఆర్.ఎస్, అనకాపల్లి,డాక్టర్ జగన్నాధం, డీన్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్, బాపట్ల,డాక్టర్ ఎన్. రాజ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం, కొండంపూడి మరియు శాస్త్రవేత్తల బృందం ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని సూచించారు.వరి మాత్రమే కాకుండా మొక్కజొన్న, కందులు, రాగులు, మినుములు, పెసలు, ఇతర అపరాల సాగుపై అవగాహన కల్పించారు.మెట్ట ప్రాంతాల్లో కూరగాయలతో పాటు పూల తోటలు, జీడి, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.నాట్లు వేసి నెల రోజులు దాటినందున నారుమడుల్లో చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం మరియు నీటి యాజమాన్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.డాక్టర్ ముకుందరావు మాట్లాడుతూ "వాతావరణ మార్పులకు అనుగుణంగా సమీకృత వ్యవసాయం, మిశ్రమ పంటల విధానాన్ని అవలంబిస్తే రైతులు నష్టాలను తగ్గించుకుని లాభాలు పొందవచ్చు" అని అన్నారు.డాక్టర్ జగన్నాధం వ్యవసాయ యాంత్రీకరణ, నీటి ఆదా సాంకేతికతల గురించి, డాక్టర్ రాజ్ కుమార్ స్థానిక పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపిక గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొండకొడాబు మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉన్నత లక్ష్యాలు !!



**ఆనందపురం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** విద్యార్థులు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆనందపురం మండలం వెల్లంకి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం, బాలల సహాయవాణి సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా జీవితంలో మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల రక్షణకు సంబంధించిన నిబంధనలపై విద్యార్థులకు వివరించారు. బాలల రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను అవసరమైన సందర్భాల్లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో చట్టాలపై విద్యార్థులు తెలుసుకున్న విషయాలు భవిష్యత్తులో వారి జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త కె. నరేంద్ర బాలల సహాయవాణి 1098 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు లేదా రక్షణ అవసరమైన సందర్భాల్లో 1098కు సమాచారం అందించి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త కె. నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ 53వ ఆవిర్భావ దినోత్సవం!



**ముంచంగిపుట్టు , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** స్థానిక యుటిఎఫ్ జండా దిమ్మె వద్ద ముంచంగిపుట్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపీ ల ఆధ్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవం మండల గౌరవ అధ్యక్షులు ఒలుగు చిన్నయ్య చే జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కోశాధికారి మొశ్యా. ధర్మారావు మాట్లాడుతూ: హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా 1974 ఆగస్టు 10 న ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పోరాడటంతో పాటు ప్రభుత్వ బదుల బలోపేతానికి సంఘం కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందని తెలిపారు ఉపాధ్యాయులు అందరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, తమకు రావలసిన ఆర్థిక బకాయిలు, పెండింగ్ డీఏలు ఐఆర్, పీఆర్సీ మొదలగు వాటి కోసం పోరాటానికి కలిసి రావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతానికి కార్యవర్గమంతా సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్. రాజు, యస్.గోపి, సహాధ్యక్షురాలు కె.ముక్తమ్మ, యుటిఎఫ్ సీనియర్ సభ్యులు కే సూర్యనారాయణ, పి.గోవింద్, సిహెచ్ మోహన్, రఘుమణి, ధనపతి, మత్స్యలింగం, లీలావతి పాల్గొన్నారు.

## వనభసింగిలో పోలీసుల అవగాహన సదస్సు




**ముంచంగిపుట్టు , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** ముంచింగిపుట్టు ఎస్.ఐ పి నాని పోలీస్ స్టేషన్ సిబ్బంది సోమవారం కొత్తూరు గ్రామంలో ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ నాని మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత, బాల్య వివాహాల నిరోధం, గంజాయి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు (రహదారి భద్రత), మరియు ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, పోలీసులు అందించే రక్షణ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్..దేవరాపల్లిలో గర్భిణులకు ప్రత్యేక చెకప్‌లు



**దేవరాపల్లి , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రమైన దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో డాక్టర్ వనజ 22 మంది గర్భిణులకు పూర్తి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, బరువు, హిమోగ్లోబిన్, మధుమేహ పరీక్షలతో పాటు అవసరమైన ఐరన్, కాల్షియం మాత్రలు మరియు ఇతర మందులను ఉచితంగా అందించారు. గర్భిణులందరికీ ఉచితంగా అన్ని రకాల పరీక్షలు, ల్యాబ్ టెస్టులు చేయడం ఈ పథకం లక్ష్యం.గర్భిణులు పాలు, పండ్లు, ఆకుకూరలు, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు రోజూ వేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అధిక రక్తస్రావం, తీవ్ర తలనొప్పి, కాళ్ల వాపు వంటి ప్రమాద లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని అవగాహన కల్పించారు. బీపీ, షుగర్, తక్కువ హిమోగ్లోబిన్ ఉన్న గర్భిణులను గుర్తించి వారికి ప్రత్యేక ఫాలోఅప్ ఇస్తామని డాక్టర్ వనజ చెప్పారు.గర్భిణులందరూ తప్పనిసరిగా రెండు డోసుల టీటీ టీకా వేయించుకోవాలని సిబ్బంది వివరించారు. డాక్టర్ వనజ మాట్లాడుతూ “గర్భధారణ సమయం నుంచే క్రమం తప్పకుండా చెకప్‌లు చేయించుకుంటే తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు.సిహెచ్ఓ ఆనంద్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రతి గర్భిణిని పిహెచ్‌సికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆనంద్, పిహెచ్ఎన్ అప్పలనరసమ్మ, హెచ్‌వి లక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరిలోవలో పులి హల్చల్ అవాస్తవం : సిఐ ఎస్ శ్రీనివాస్



**ఆరిలోవ , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** ఆరిలోవలో పులి సంచరిస్తుందన్న ప్రచారం అవాస్తవమని ఆరిలోవ సీఐఎస్ శ్రీనివాస్ ప్రకటించారు.

సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వాట్సాప్ లలో ఫేస్బుక్లో ఆరిలోవ ప్రాంతంలో పులి సంచరిస్తుందని ప్రచారం జోరుగా హల్చల్ చేస్తుందన్నారు. ఆ ఫోటోలు గ్రూపులలో షేర్ చేసిన వ్యక్తులను విచారించగా అది తప్పుగా నిర్ధారణ జరిగిందని అసలు పులి సంచరించడం లేదని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళన గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇకపై యువత వాస్తవాలనే ప్రచారం చేయాలే కానీ అవాస్తవాలను తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయరాదని ఈ సందర్భంగా శ్రీనివాస్ హెచ్చరించారు

## పచ్చ పసుపుకంటే నల్ల పసుపుతో చాలా ప్రయోజనాలు



భారతీయ వంటకాలకు అదనపు రుచినిచ్చేది చిటికెడు పసుపే! పోషకాల్లో పసుపుది ప్రత్యేక స్థానం. అయితే, అసలు పసుపును మించిన ఔషధి నల్లని పసుపు అంటున్నారు నిపుణులు. సాధారణ పసుపు కంటే దీనిలో ఎక్కువ మోతాదులో కర్క్యుమిన్ ఉంటుంది. వంటకాల్లో నల్ల పసుపు వినియోగంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలం. శరీరంలో గాయాలు, దెబ్బల వల్ల వచ్చిన వాపుల్ని తగ్గించడంలో ఇది సహకరిస్తుంది. అంతేకాకుండా శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులనూ నివారిస్తుంది. ఆర్థరైటిస్ లాంటి వ్యాధులను నియంత్రించే శక్తి కూడా ఉంది. నల్ల పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఇవి శరీరంలోని ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మాన్ని కాపాడతాయి. అలాగే దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ముఖంపై మొటిమలు, గుల్లల్లాంటి వాటిని తగ్గిస్తాయి. జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో నల్ల పసుపు ప్రభావవంతంగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలోనూ సహాయ పడుతుంది. శరీర బరువును నియంత్రించడంలోనూ సహకరిస్తుంది. ఆంథోసైనిన్ వల్ల నల్ల పసుపు ముదురు ఊదా రంగులో ఉంటుంది. ఇది కొన్ని రకాల క్యాన్సర్లను రానీయకుండా చేస్తుందని అధ్యయనాల్లో తేలింది. అందువల్ల సాధారణ పసుపుతోపాటు నల్ల పసుపునీ వంటల్లో వాడటం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు.

### ఈ ఆహార పదార్థాలతో రక్తహీనతకు చెక్

శరీరంలో జీవక్రియలను వేగవంతం చేయడంతో పాటు రక్తంలో ఆక్సిజన్ సరఫరా సహా పలు శారీరక విధులు నిర్వర్తించడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఐరన్ లోపంతో రక్తహీనత బారినపడి ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఇటీవల గణనీయంగా పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ముఖ్యంగా వేసవిలో మనం తీసుకునే ఆహారంలో ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవడంతో ఐరన్ లోపాన్ని చాలావరకూ అరికట్టవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలకూరలో ఐరన్ అధికంగా ఉండటంతో రోజూ ఈ ఆకుకూరను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పాలకూరతో పాటు సిట్రస్ పండ్లు, బెల్‌పెప్పర్స్ శరీరం ఐరన్‌ను సక్రమంగా సంగ్రహించేందుకు తోడ్పడతాయి.

# సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండి



**పాయకరావుపేట , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు తెలిపారు. సోమవారం మండలంలోని కుమారపురం, పెద్దూరు గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్జున రావు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరసనలు, జిల్లాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పాదయాత్రలు. రోజుకొక ప్రజా సమస్యను ప్రధానంగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించడం. సెప్టెంబర్ 1 ఢిల్లీలో జరిగే "ఛలో ఢిల్లీ" కార్యక్రమంలో ప్రజలు, రైతు కూలీలు, కార్మికులు, పార్టీ అనుబంధ సంఘాలు, పార్టీ సానుభూతిపరులు, పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల పరిపాలనలో పెట్టుబడిదారీ వ్యవస్థలో దోపిడి దౌర్జన్యాలకు కొమ్ముకాస్తుందని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేసి, ప్రైవేటు వ్యవస్థలతో పబ్బం గడుపుతున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. దేశంలో రైతులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు , దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, మహిళలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు శాఖ కార్యదర్శి వీరబ్బాయి, రమణమ్మ, రామచంద్ర, విశ్వేశ్వరరావు, తమ్మియ్యరాజు, ముత్తు లక్ష్మి పాల్గొన్నారు.

# ఎల్నినో నేపధ్యంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి



**పాయకరావుపేట , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలో రైతులకు సోమవారం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ అధికారులు కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, చించలపు ప్రదీప్, మజ్జూరి నారాయణరావు, విలియం కేరీ, పాక్స్ సొసైట్ చైర్మన్లు చిక్కాల శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, బిజెపి నాయకులు వేముల రమణ, కూటమి నాయకులు శ్రీదేవి, కలిగట్ల శ్రీనివాస్, రావాడ గోవిందరెడ్డి, ఎగదాసు నానాజీ, కట్టా శ్రీను, కూలి నానాజీ, మంచాల గోపి, మందపాటి వాసురాజు, కాండ్రేగుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఎల్నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో తేలిక రకాలైన MTU-1224, RNR -15048 లను కొంచెం ఆలస్యమైన సాగు చేసుకోవవచ్చని బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బిసిటి శాస్త్రవేత్తలు కొర్ర శైలజ, శ్రీ హరి అధికారులు పాల్గొన్నారు.

ఆలస్యంగా వరి వేసుకునేటప్పుడు నాట్ల కన్నా ఎదవరి సాగు చేయడం మేలని వివరించారు. యూరియా, పొటాష్ వంటి రసాయన ఎరువులను వీలైనంత మేర తగ్గించుకొని, జీవన ఎరువులు వాడడం నేలకి, పంటకి మంచిదని జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె. ఝాన్సీ లక్ష్మి వివరించారు. ప్రస్తుతం ఎరువుల పంపిణీ విధానం, మరియు అందుబాటులో ఉన్న వరి రకాలను ఇంచార్జ్ ఏడి కె. ఉమా ప్రసాద్ వివరించారు. వ్యవసాయ అధికారి జి సుగుణ, సేంద్రీయ వ్యవసాయం, పంటల బీమా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆది నారాయణ, సుగుణ, సరోజినీ,అప్పారావు, రాజకమల్, ఏఈఓలు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వెస్ట్ జోన్ లో ఆగస్టు 26 న బహిరంగ వేలం నిర్వహణ : జివిఎంసి జోనల్ కమిషనర్ బి.హేమావతి

**విశాఖపట్నం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ వెస్ట్ జోన్ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఆగస్టు 26వ తేదీన ఉదయం 11 గంటలకు వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి. హేమావతి సోమవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. వార్డు నెం.60 లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.8,16,23,24,25, 26,33,41,46,47,56, 57, ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 , ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి కి మరియు మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) లకు ఒక సంవత్సరం కాల పరిమితి కి గుత్త కు ఇచ్చుటకు తేది ఆగస్టు 26, 2026 ఉ.గం. 11 లకు వేలం పాట జరుగునని వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు గాని సంస్థలు గాని పూర్తి వివరాల కొరకు వెస్ట్ జోన్ గౌరీ నగర్, ఎన్ఏడి జంక్షన్ కార్యాలయంలోని పని దినాలలో పర్యవేక్షకులను సంప్రదించాలని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# 280 మంది గిరిజన బాలికల భద్రతపై నిర్లక్ష్యమా..?

- బూడిద ఇటుకలతో నిర్మాణం.. పలువురు ఆగ్రహం .
- ప్రభుత్వ నిధులకు రక్షణ కరువైందంటున్న స్థానికులు
- టెంపరరీ ఉద్యోగులచె భవన నిర్మాణ పర్యవేక్షణా...?
- ప్రలోభాలతో కోట్లు దండుకుంటున్న గుత్తేదారు
- నిర్మాణ నాణ్యతపై ప్రభుత్వ ఉన్నతాధికారులతో విచారణ చేయించాలని డిమాండ్



**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్.ఎస్.ఏ) గిరిజన విద్యార్థుల కోసం చేపడుతున్న భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా..? అనే ప్రశ్నలు ఇప్పుడు చింతూరు ప్రాంతంలో వినిపిస్తున్నాయి. సుమారు రూ. 2.55 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా నిర్మాణంలో ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ మిశ్రమం తదితర అంశాలపై స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం పూర్తయిన తర్వాత సుమారు 280 మంది గిరిజన బాలికలు విద్యను అభ్యసించాల్సి ఉందని, ఇలాంటి భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణ దశలోనే నాణ్యతపై అనుమానాలు తలెత్తుతున్నప్పుడు సంబంధిత అధికారులు స్పందించి నిపుణులతో పరీక్షలు నిర్వహించాలని వారు కోరుతున్నారు.

### బూడిద ఇటుకలతో ఎందుకు నిర్మిస్తున్నారు..?

భవన నిర్మాణంలో బూడిద ఇటుకలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకల నాణ్యత, వాటి బలం, ఇసుక నాణ్యత, సిమెంట్-ఇసుక నిష్పత్తి వంటి అంశాలను అధికారికంగా పరీక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. "కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న భవనం ఇది. నాణ్యతపై అనుమానం ఉన్నప్పుడు నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపి పరీక్షలు చేయించడానికి అధికారులకు ఇబ్బంది ఏమిటి?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

### పర్యవేక్షణ ఎవరిది..?

ప్రభుత్వ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు సంబంధిత శాఖలలో ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ పనులు జరుగుతున్న సమయంలో వారి పర్యవేక్షణ ఎంతవరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణ పనులను కేవలం రిటైర్డ్ అయిన వారిని కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకొని వారిని ఈ పనుల పర్యవేక్షణకు ఉన్నతాధికారులుగా నియమించటం వల్ల కాంట్రాక్టర్ వారిని ప్రలోభాలకు గురిచేసి వారికి నచ్చినట్టుగా ఉపయోగించుకోవడం ఆ అవుట్సోర్సింగ్ సిబ్బంది తోటే పర్యవేక్షణకు పరిమితం చేస్తే నాణ్యతను ఎవరు నిర్ధారిస్తారన్నది స్థానికుల ప్రశ్న. ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న భవనాలకు ప్రభుత్వ ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని వారు కోరుతున్నారు.

### నాణ్యతపై ఉన్నతస్థాయి పరీక్షలు చేయాలి

భవన నిర్మాణంలో ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్, కాంక్రీట్ తదితర నిర్మాణ సామగ్రి నమూనాలను సంబంధిత అధికారులు సేకరించి అధికారిక నాణ్యత పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నిర్మాణ పనులకు సంబంధించిన డిజైన్, ప్లానింగ్, స్ట్రక్చరల్ డిజైన్, మెటీరియల్ స్పెసిఫికేషన్లు, వర్క్ ఆర్డర్, కొలతల పుస్తకం (ఎం.బి), బిల్లులు తదితర రికార్డులను కూడా పరిశీలించాలని కోరుతున్నారు.

### భవిష్యత్తులో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..?

నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులు ఆ భవనాన్ని వినియోగించాల్సి ఉంటుంది. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే భవిష్యత్తులో భవనానికి ఏదైనా నష్టం లేదా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "పిల్లలు చదువుకునే భవనం విషయంలో ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు చేయడం కంటే నిర్మాణ దశలోనే నాణ్యతను నిర్ధారించాలి" అని వారు అంటున్నారు.

### ప్రభుత్వ అధికారులు స్పందించాలి

రూ. 2.55 కోట్ల వంటి భారీ మొత్తంతో చేపడుతున్న నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఉన్నతాధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణ ప్రాంతాన్ని ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి, సోషల్ వెల్ఫేర్ లేదా ఎన్ ఆర్ జి ఎస్ ఉన్నతాధికారులు లేదా స్వతంత్ర పర్యవేక్షణ కమిటీని నియమించి డీఈ/ఈఈ స్థాయి ఇంజినీర్లతో పనులను తనిఖీ చేయించాలని, అవసరమైతే ఒక కమిటీని నియమించి స్వతంత్ర నాణ్యత నియంత్రణ సంస్థతో పరీక్షలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము. ఆ నిధులతో నిర్మించే భవనం కనీసం ఇరవై ఏళ్లు నిలబడాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గిరిజన బాలికలు వినియోగించనున్న విద్యాసంస్థ కావడంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణ సామగ్రి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తారా..? నిర్మాణంలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దే చర్యలు తీసుకుంటారా..? లేక నిర్మాణం పూర్తయ్యే వరకు చూసీచూడనట్లు వ్యవహరిస్తారా..? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి లక్ష్యం



**ముంచంగిపుట్టు , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతీ ఊరికి అభివృద్ధి, అందిచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ , ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం, కించయిపుట్టు పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంపై రూపొందించిన కరపత్రాలను ప్రతీ ఇంటికి అందించి వివరించారు. పార్టీ నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, కూటమి ప్రభుత్వంలోని గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని మారుమూల గ్రామానికి కూడా నూతన రహదారులు, నిర్మాణాలు జరుగుతున్నాయని, పార్టీ లకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ఈ పథకాలతో అన్ని కుటుంబాలకు మేలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ అడికటీయ తిరుపతి రావు మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం సుజనకోట పంచాయతీ టీడీపీ అధ్యక్షులు మఠం. ప్రసాద్ పడాల్,టీడీపీ పంచాయతీ కార్యదర్శి రణ. ఒరిబొందుటీడీపీ పెద్దలు మఠం. ఆదినారాయణ పడాల్ యూనిట్ ఇంచార్జి కె. సింహాచలం మరియు టీడీపీ పార్టీ అభిమానులు, మహిళలు,యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం ?

### పేలిన గ్యాస్ సిలిండర్ తప్పిన ప్రాణనష్టం



**మధురవాడ , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** పీఎం పాలెం,రామాలయం సమీపంలోని ఆర్ హెచ్ కాలనీలో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికుల సమాచారం ప్రకారం... కాలనీలోని ఒక రెండంతస్తుల భవనం పై చిన్న ఇంటిలో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఇంట్లో వారు బయటకు వచ్చేసారు.. మరికొద్ది సేపటికి గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈప్రమాదంలో ఇంట్లోని వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పి అందరూ ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది. పీఎం పాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.



**ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ శ్రీ శ్రీ వరహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగత పలికి ముందుగా దర్శనం అనంతరము వేద పండితుల వేద ఆశీర్వచనం అందజేశారు అనంతరం శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు : ఆగస్టు 10 ( మనం న్యూస్ ) సింహాచలం**

# పేపర్ ప్రకటనలు మాకొద్దు..

# ఏజెన్సీలో ఆదివాసీలకు 100% ఉద్యోగ నియామక చట్టం చేయాలి

### 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి

**కూనవరం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా, కూనవరం మండల పరిధిలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం చిన్నార్కూర్ పంచాయతీలో జీన్నెలగూడెం గ్రామం పంద్రాజుపల్లి గ్రామం లోఘనంగా రేలా నృత్యాలు, కొమ్ము కోయ విన్యాసాలతో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసి సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు పాలక ప్రభుత్వాల నుంచి ఆదివాసులు కోరుకునేది పేపర్ ప్రకటనలు కాదని, ఏజెన్సీలో ఆదివాసులకు 100% ఉద్యోగాలు కల్పించే చట్టం మరియు 1/70 చట్ట పరిరక్షణ ముఖ్యమని దీనితో పాటుగా ఆదివాసీ హక్కులు చట్టాలను కాపాడబడడం కోసం ఆదివాసులంతా కలసికట్టుగా ముఖ్యమించడానికి సిద్ధంగా ఉన్నామని కూనవరం మండలం లోని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈరోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని ఆదివాసి గ్రామాల్లో ఆదివాసి జెండా ఆవిష్కరణలు జరిపి కూనవరం మండలంలోని కోతలగుట్ట కొమరం భీమ్ విగ్రహం సచివాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు ఆదివాసి సంఘాల నాయకులు అందరూ కలిసి ఆదివాసి అమరవీరుల ఫోటోలకు నివాళులర్పిస్తూ ఆదివాసి స్థూపాల వద్ద కొబ్బరికాయలు కొట్టి,జండా ఆవిష్కరణ చేస్తూ సభా



ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాలను అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపడంతో పాటుగా ఉన్న చట్టాలను తుంగలో తొక్కాలని చూస్తున్నాయని ఇదేవిధంగా వ్యవహరిస్తే ఆదివాసి సమాజం మొత్తం ఉప్పెనలా కదిలి పోరుబాట నడుపుతుందని హెచ్చరిక చేశారు. రెండు మూడేళ్లుగా జీవో నెంబర్ 3 విషయంలో పాలక ప్రభుత్వాలు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి తప్ప పునరుద్ధరించి చట్టం చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆదివాసిల భూములకు రక్షణగా ఉన్నటువంటి 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కొంతమంది కుట్ర దారులు కేసులు వేస్తుంటే ఆ చట్టాన్ని కాపాడడం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. ఇదే తీరుగా పాలకులు వ్యవహరిస్తే ఆదివాసులం దరినీ ఐక్యం చేసి కొమరం భీమ్, కారం తమ్మన్న దొర బీర్సా ముండా, అల్లూరి లాంటి ఆదివాసి అమరవీరుల స్పూర్తితో మెరుపు పోరాటం చేయక తప్పదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదివాసి హక్కులు చట్టాలను అమలు చేయడంలో ముందుకు రావాలని కోరారు. మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జడ్పీటిసి ఎంపీటీసీలు సర్పంచులు పిసా కమిటీ సభ్యులు, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా ఉద్యోగ సంఘాల నాయకులు ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

### సురక్షితంగా బయటపడ్డ ఉపాధ్యాయురాలు





**ముంచంగిపుట్టు , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** విధి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయురాలు ఘోర ప్రమాదానికి గురైంది, ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గడ్డలు పొంగి ప్రవహిస్తుండగా వరద ఉధృతికి ఉపాధ్యాయురాలు కొట్టుకుపోతూ గ్రామస్తుల సహకారంతో ప్రాణాలతో బయటపడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ట మండలంలో చోటు చేసుకుంది. ఉపాధ్యాయురాలు పాఠశాలకు వెళ్ళుటకు కర్లపొదర్ గెడ్డ దాటుతుండగా వరద ఉధృతికి సుమారు 100 మీటర్లు కొట్టుకుపోయింది. చివరికి గెడ్డ మధ్యలో ఉన్న ఓ చెట్టు కొమ్మలో పట్టి సురక్షితంగా బయటపడింది. ఘటనను గమనించిన గ్రామస్తులు హుటాహుటిన ఆమెను బయటకు తెచ్చి ఆసుపత్రికి తరలించారు. గాజువాకకు చెందిన ఉపాధ్యాయురాలు ఎమ్.మణి లక్ష్మీపురం పంచాయతీ కర్లపోదురులో టీచరుగా విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలకు వెళ్లే గ్రామంలో వాగు దాటుతుండగా గెడ్డ లోతున గమనించలేకపోయనని, లోతు అధికంగా ఉండటంతో ఈతరాక సుమారు వంద మీటర్లు గెడ్డలో కొట్టుకుపోయనని, చెట్టుకొమ్మ సహాయంతో బయటపడ్డానని, తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నట్లు వెల్లడించారు. కాగా వంతెన నిర్మాణం చేపట్టకపోవటం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయనీ, ఏమైనా జరగరానిది జరిగి ఉంటే ఎవరు బాధ్యులని, వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంతవాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీ ప్రకాష్ లో ఘనంగా ముగిసిన సౌత్ జోన్-1 హ్యాండ్ బాల్ పోటీలు

## విజేతలకు పతకాలు, జ్ఞాపికలు ప్రధానం

**పాయకరావుపేట , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీబీఎస్ఈ సౌత్ జోన్-1 హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ ఎన్.సి.సి. గ్రూప్ కమాండర్ నితిన్ మోహన్ అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ఉత్సవంలో ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులలో ఉన్నత నైపుణ్యాలు వెలికి తీసేందుకు, మంచి క్రమశిక్షణ అలవరచు కోవడానికి చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందటమేకాక చక్కని దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, మీరు ఎంచుకున్న రంగం ఏదైనా కష్టపడి పని చేయాలని అన్నారు. నేటి యువతే మన దేశానికి భవిష్యత్తని, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు క్రీడలను ప్రోత్సహించడమేకాక మంచి క్రీడాకారులను తయారు చేయడం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యాన్ని పొందవచ్చని దాని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందవచ్చని విద్యార్థులకు హితవు పలికారు. ఈ పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు తన అభినందనలు తెలియజేసారు. గౌరవ అతిథిగా విచ్చేసిన అనుపమ అగర్వాల్ మాట్లాడుతూ... ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందిచడం ఎంతో ఆనందంగా ఉందని, బాలురతో సమానంగా బాలికలు కూడా రాణించి పతకాలు పొందటం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇక్కడ ఉన్న క్రీడాకారులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... సౌత్ జోన్ -1 హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాలు మరియు తమిళనాడు నుండి 100కి పైగా పాఠశాలల నుండి 2500 మంది క్రీడాకారులు ఎంతో ఉత్సాహం గా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారన్నారని. గెలుపే లక్ష్యంగా ఆడి గెలిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తే మంచి శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ధైర్యం కలుగుతుందన్నారు. గెలుపు ఓటమిలను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం అలవర్చుకోవాలనీ క్రీడాకారులకు హితవు పలికారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని, జాతీయ స్థాయి పోటీలు బాలికలకు అక్టోబర్ 1 నుండి 5 వరకు చందౌలీ, ఉత్తరప్రదేశ్ లోనూ, బాలురకు అక్టోబర్ 9 నుండి 14 వరకు కురుక్షేత్ర, హర్యానా లోనూ జరుగుతాయని అయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిధులు పతకాలు, జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత సి. హెచ్.వి.కె.నరసింహారావు,డైరెక్టర్ సిహెచ్.సమీరా, సీబీఎస్ఈ పరిశీలకులు స్వామి, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, ప్రిన్సిపల్ రవి, వివిధ ప్రాంతాల నుండి హాజరైన క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:**

అండర్ -19 బాలుర విభాగంలో ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, రాజమండ్రి, ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ స్థానం: ఎరైజ్ ఇంటర్నేషనల్ స్కూల్, అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్

**అండర్ -17 బాలుర విభాగంలో**



ప్రథమ స్థానం: వెలమల్ విద్యాలయ, మీనంబాకం, తమిళనాడు, ద్వితీయ స్థానం: డాల్ఫిన్ ఎలైట్ స్కూల్, మధురై, తమిళనాడు

**అండర్ -14 బాలుర విభాగంలో**

ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట, ఆంధ్ర ప్రదేశ్, ద్వితీయ స్థానం: వెలమల్ విద్యాలయ, వనగరమ్, తమిళనాడు

**అండర్ -19 బాలికల విభాగంలో**

ప్రథమ స్థానం: .వెలమల్ విద్యాలయ, మీనంబాకం, తమిళనాడు, ద్వితీయ స్థానం: జీకే శెట్టి వి వి సీనియర్ సెకండరీ స్కూల్, అంబత్తూర్, తమిళనాడు

**అండర్ -17 బాలికల విభాగంలో**

ప్రథమ స్థానం:వెలమల్ విద్యాలయ, మీనంబాకం, తమిళనాడు, ద్వితీయ స్థానం: డాల్ఫిన్ ఎలైట్ స్కూల్, మధురై, తమిళనాడు

**అండర్ -14 బాలికల విభాగంలో**

ప్రథమ స్థానం: శ్రీ విద్యా మందిర్ హెచ్ ఆర్ సెకండరీ స్కూల్, సేలం, తమిళనాడు , ద్వితీయ స్థానం: ఓం సాధన సెంట్రల్ స్కూల్, మధురై, తమిళనాడు



# సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రాజకీయ, చారిత్రక చర్చ..వక్ఫ్ ఆస్తులు, హిందూ కోడ్ బిల్లుపై పౌరుల్లో ఆందోళన



**దేవరాపల్లి , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** భారతదేశ స్వాతంత్రానంతర రాజకీయాలు, విలీనం చేసిన ఆస్తుల కేటాయింపులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో భారీ ఎత్తున చర్చ నడుస్తోంది. రాజపుత్రులు భారతదేశానికి సమర్పించిన కోట్ల విలువైన భూములు, రాజప్రసాదాలు చివరకు వక్ఫ్ బోర్డు చేతుల్లోకి వెళ్లడం వెనుక పెద్ద కుట్ర ఉందంటూ ఒక సందేశం తీవ్రంగా ప్రచారమవుతోంది. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రాసిన ' మై ఆటో బయోగ్రఫీ 'గ్రంథంలోని అంశాలను ప్రస్తావిస్తూ పలు ఆరోపణలువెల్లువెత్తు తున్నాయి. సదరు పోస్టుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవించి ఉన్నంతకాలం 'హిందూ కోడ్ బిల్లు'ను తీవ్రంగా వ్యతిరేకించారని, ఆయన మరణానంతరమే నెహ్రూ ప్రభుత్వం దీనినిపార్లమెంటు లో ఆమోదింపజేసిందని పేర్కొన్నారు. ఆ కాలంలోనే నాయకుడు ఆచార్య జె.బి. కృపలానీ సైతం అన్ని మతాలకు సమానంగా 'యూనిఫాం సివిల్ కోడ్' తేకుండా కేవలం హిందువులకే పరిమితమైన చట్టాన్ని తేవడాన్ని ప్రశ్నించారని ప్రచారం జరుగుతోంది.దేశ విభజనతో పాటు మైనారిటీ బిల్లులు, ముస్లిం పర్సనల్ లా బోర్డు, మైనారిటీ మంత్రిత్వ శాఖల ఏర్పాటు వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలపై పలువురు పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దేశంలో రూపుదిద్దుకుంటున్న రాజకీయ మార్పులను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న సంస్కరణలను సమర్థిస్తూ.. భవిష్యత్ తరాల రక్షణ కోసం పౌరులంతా జాతీయ ప్రయోజనాల వైపు నిలబడాలని సామాజిక విశ్లేషకులు పిలుపునిస్తున్నారు.

## ప్రతిరోజూ 2 అంజీర్ పండ్లను తింటే ఏమవుతుందో తెలుసా ?



అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండు ప్రతిరోజూ ఓ రెండు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకుందాం. అంజీర్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో కరిగే కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అంజీర్ జీర్ణ ఆరోగ్యానికి మంచిది వీటిని మన డైట్లో చేర్చుకుని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య అనేది ఉండదు. అంతేకాదు ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయప డుతుంది. అంజీర్‌లో ఎన్నో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ కే, ఏ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషి యం, ఐరన్ ఉండటం వల్ల ఇవి మన శరీర పనితీరుకు ఎంతో ఆరోగ్యకరం. అంజీర్ పండులో పొటాషియం కూడా ఎక్కువ మోతాదులో ఉ ంటుంది. ఇందులోని ఖనిజాలు గుండె ఆరోగ్యాన్ని నిర్వహిస్తాయి. ముఖ్యంగా అంజీర్‌లో ఫైబర్ అధిక మోతాదులో ఉ ంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా చెక్ పెడతాయి. అంజీర్‌లో పాలీఫెనల్స్, ఫ్లెవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సమస్య రాకుండా మన శరీరాన్ని కాపాడతాయి. అంతేకాదు అంజీర్ పండ్లను తరచూ తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. అంజీర్ పండులో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మన కడుపును ఎక్కువ సమయంపాటు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీంతో మనం క్యాలరీలు తక్కువగా తీసుకున్నట్లవుతుంది. అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ అధిక మోతాదులో ఉంటుంది. ఇది మన ఎముక ఆరోగ్యానికి మంచిది. ఆస్టియోపోరోసిస్ రాకుండా మన ఎముకలను అంజీర్ పండు కాపాడుతుంది. అంజీర్ పండ్లను మీ పిల్లలకు కూడా ఇవ్వండి వారి ఎముకలు దృఢంగా మారతాయి. డయాబెటిస్ ఉన్నవారికి తీయగా ఏదైనా తినాలనిపిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో అంజీర్ పండును తినవచ్చు. ఈ పండు రుచి తింటే తీయగా ఉంటుంది. కానీ, మన రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెంచవు. డయాబెటిస్ వారు కూడా ఈ పండును డాక్టర్ సలహా మేరకు తీసుకోవచ్చు

# ఏపీ జెన్ - జెడ్ వార్ నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి : చిన్న శ్రీను

**తగరపువలస , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ జెన్ –జెడ్ వార్ కార్యక్రమంలో భాగంగా, డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ భీమిలి నియోజకవర్గంలో చేపట్టిన నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్ నుంచి నిరసన ర్యాలీ ప్రారంభించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో సమీకరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ర్యాలీని ప్రారంభించేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ--2025 నియామకాల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు పోలీసులు విధించిన ఆంక్షలపై చిన్న శ్రీను తీవ్రంగా స్పందించారు. డీఎస్సీ నియామకాలపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నప్పటికీ ప్రభుత్వం సమగ్రంగా స్పందించకుండా నిరసనలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. నియామక ప్రక్రియపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, అవసరమైతే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అర్హత, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు రావాల్సిన చోట ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండకూడదని, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువతలో నెలకొన్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన వారిని అడ్డుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు, నియామక ప్రక్రియపై పూర్తి పారదర్శకత వచ్చే



వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తుందని చిన్న శ్రీను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల ప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, నిరుద్యోగ యువత, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహనతో ఉన్నత లక్ష్యాలు !!

**ఆనందపురం , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** విద్యార్థులు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్ సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆనందపురం మండలం వెల్లంకి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం, బాలల సహాయవాణి సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా జీవితంలో మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను




అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల రక్షణకు సంబంధించిన నిబంధనలపై విద్యార్థులకు వివరించారు. బాలల రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను అవసరమైన సందర్భాల్లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో చట్టాలపై విద్యార్థులు తెలుసుకున్న విషయాలు భవిష్యత్తులో వారి జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త కె. నరేంద్ర బాలల సహాయవాణి 1098 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు లేదా రక్షణ అవసరమైన సందర్భాల్లో 1098కు సమాచారం అందించి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త కె. నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలు



కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లేత కొబ్బరి నీళ్లలో అనేక సూక్ష్మ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్, పొటాషియం, సోడియం అత్యధికంగా ఉండి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నీటిలోని కాల్షియం ఎముకల్ని, పళ్ళను దృఢంగా ఉంచి, కండరాల బలోపేతానికి సహకరిస్తుంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. విరోచనాలతో ఇబ్బంది పడే వారు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు కొబ్బరి నీరు తాగాలి. మెగ్నిషియం , క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్న కొబ్బరి నీరు తాగడం వల్ల గర్భవతులకు మలబద్దకం, జీర్ణకోశంలో సమస్యలు తలెత్తవు.పాలిచ్చే తల్లులు నీళ్ల తాగితే పాల ద్వారా వారి బిడ్డలకు ఈ పోష కాలు అందుతాయి. కొబ్బరి నీరు తల్లి పాలలో చేరి లారిక్ యాసిడ్‌ను పెంచుతుంది. దీనిలో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి చిన్నపిల్లలు అనేక ఇన్ ఫెక్షన్ల నుంచి రక్షించ బడతారు. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును తగ్గించడంలో సహకరి స్తాయి. కొబ్బరి నీరు మూత్రకోశ ఇన్‌ఫెక్షన్ల్లు, మూత్రపిండంలో రాళ్లను తగ్గించడంలో సహాయపడతాయి.రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నీళ్లను ముఖంపై రాసుకుంటే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.

## వేసవి తాపాన్ని తగ్గించే చియా సీడ్స్



నలుపు, తెలుపు రంగుల్లో మార్కెట్లో లభించే చియా సీడ్స్ వల్ల అధిక బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. అధిక బరువుతో బాధపడేవారు చియా సీడ్స్‌ని ఆహారంలో భాగం చేసుకుంటే బరువు తగ్గుతారని పలు పరిశోధనలు వెల్లడించాయి. చియా సీడ్స్‌ని నేరుగా తీసుకోకూడదు. వాటిని నీటిలో నానబెట్టాలి. అలా నానబెట్టిన వాటిని పెరుగులోనూ, సలాడ్స్‌లోనూ వేసుకుని తీసుకోవచ్చు. నానబెట్టిన వాటిని ఒక గ్లాసు నీటిలో వేసుకుని అందులో కొద్దిగా నిమ్మరసం, ఉప్పు లేదా పంచదార, గ్యాస్ వాటర్‌ని పోసుకుని తీసుకోవచ్చు. చియా సీడ్స్ వల్ల బరువు మాత్రమే కాదు. వేసవి తాపం నుంచి కూడా ఉపశమనం పొందచ్చు. చియా సీడ్స్‌లో ప్రొటీన్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల ఇవి జీర్ణక్రియకు ఎంతో దోహదపడతాయి. మీ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి.

# నూతన రిక్రూట్మెంట్ తక్షణమే చేపట్టాలి

**గాజువాక / కలకత్త , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** దేశంలో ఉన్న స్టీల్ పరిశ్రమలలో నూతన రిక్రూట్మెంట్ తక్షణమే చేపట్టాలని స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు జె అయోధ్య రామ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫీస్ బేరర్స్ సమావేశం కలకత్తాలో జరిగింది. ఈ సమావేశంలో జె అయోధ్య రామ్ మాట్లాడుతూ నేడు దేశం 300 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని దానికి అవసరమైన కార్మికుల సంఖ్యను పెంచకుండా తగ్గిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒక ప్రక్క ఉద్యోగ విరమణ ద్వారా ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ ఉంటే విఆర్ఎస్ పేరుతో దేశంలోని అన్ని స్టీల్ పరిశ్రమలలో కార్మికులపై, కాంట్రాక్ట్ కార్మికులపై, ఉద్యోగులపై యాజమాన్యం ఒత్తిడి చేస్తుందని ఆయన అన్నారు. ప్రధానంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉత్పత్తి ఆధారంగా వేతనాలు చెల్లిస్తోందని, కార్మికులకు రావలసిన 900 కోట్ల రూపాయల బకాయిలను



యాజమాన్యం చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తోందని ఆయన వివరించారు. అలాగే నేడు ఎలాయి స్టీల్ ప్లాంట్ ను దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కనుక నేడు విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయడానికి అడ్డంకి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం విశాఖ ఉక్కును సెయిల్ విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెయిల్ నూతన వేతన ఒప్పందానికి సన్నద్ధమవుతున్న ఈ తరుణంలో విశాఖ ఉక్కు కార్మికులకు సెయిల్ అమలు అవుతున్న వేతనాలను తక్షణం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేశంలోని వివిధ స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు మరియు స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు తపన్ సేన్, ప్రధాన కార్యదర్శి లలిత్ మిశ్రా, కార్యదర్శి యు రామస్వామి పాల్గొన్నారు.

# వేంగడ పంచాయతీలో ఉద్యానవన పంటల మొక్కలు పంపిణి

### వి.బి.జి. రాంజీ ఉపాధి పథకం ద్వారా 76 మంది రైతులకు చేయూత

**అనంతగిరి , ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** మండలంలో వేంగడ గ్రామపంచాయతీలో వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా సిబ్బంది నేతృత్వంలో ఉద్యానవన పంటల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు టెక్నికల్ అసిస్టెంట్ చలం హాజరయ్యారు. ఈ సందర్భంగా వేంగడ పంచాయతీ లో అర్హులైన 87 మంది 190 ఎకరాలు ప్రతి రైతులకు వివిధ రకాల ఉ ద్యానవన పంటల నాణ్యమైన మొక్కలను పంపిణీ చేశారు. రైతులకు మొక్కలను అందజేసి వాటి సంరక్షణ, పెంపకంపై పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, 2026--027 ఆర్థిక సంవత్సరంలో రైతుల ఆదాయాన్ని పెంపొం



దించే లక్ష్యంతో నాణ్యమైన ఉద్యానవన మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మొక్కలను శ్రద్ధగా సంరక్షిస్తే భవిష్యత్తులో మంచి దిగుబడులతో పాటు ఆర్థికంగా లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉపాధి హామీ సిబ్బంది, క్రిష్ణ. గురుమూర్తి పేసా కార్యదర్శి మాణిక్ చందర్ గోవింద్ మోహన్ రాము ప్రసాద్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



**డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు విశాఖపట్నం సిటీ దువ్వాడ పోలీసు స్టేషన్ పరిధిలో దువ్వాడ సి.ఐ మరియు ఎస్.ఐ రామచంద్ర రాజు మరియు సిబ్బంది . తేదీ 10:08:26 న ఉదయం 08:30 గం లకి వడ్లపూడి జంక్షన్ నందు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై రైడింగి చేసి సేనాపతి కనకరావు ను అరెస్టు అతని వద్ద నుండి 09 మధ్యం సీసాలను స్వాదినం చేసుకొని సీజ్ చేయడదమైనది : ఆగస్టు 10 ( మనం న్యూస్ ) దువ్వాడ**



# ఘనంగా బాజపా రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు

## గాజువాకలో పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించిన బాజపా శ్రేణులు



**గాజువాక , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** బిజేపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గాజువాక కన్వీనర్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (ఖచీ=) ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి మాధవ్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సారధ్యం ,అటల్ మోదీ సుపరిపాలన యాత్ర,జనతా వారధి, మన ఊరు మన జెండా వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పార్టీ జెండా ప్రతి వీదిలో ఎగిరే విధంగా కార్యకర్తలను తయారు చేసారని అన్నారు. ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఖచీ= సౌజన్యంతో మాధవ్ పుట్టిన రోజు సందర్భంగా అగనంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ లో 100 మంది రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు. గాజువాక శ్రీనగర్ డిజైర్ సొసైటీ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ మరియు పాతకర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో వంద మంది పేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసామని కేఎన్ఆర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,బొత్స దిలీప్,రంగనాయకులు,ఈశ్వరరావు, కృష్ణారెడ్డి,ముసలయ్య,జాగారపు శ్రీను,తాతారావు, రవీంద్ర,రాజు,కేవి రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**సోమవారం భీమిలి సీఐ దివాకర్ యాదవ్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భం మనం దిన పత్రిక ఉత్తరాంధ్ర బ్యూరో చీఫ్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఎం వి ఎస్ జి తిలక్ శాలువాతో భీమిలి పోలీస్ స్టేషన్ లో సత్కరించారు**

**: భీమిలి, ఆగస్టు 10 ( మనం న్యూస్ )**

# మహిళలూ ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!




ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసర మవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసు కుందాం. విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్షఎ కీలక మైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి. విటమిన్-సి : రోగ నిరోధక శక్తికి పెంపొందించుకోవటానికి తప్పకుండా రోజువారీ డైట్‌లో తీసుకోవాలి. ఇది రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఇది సిట్రస్ ఫ్రూట్స్, బంగాళా దుంపలు, స్ట్రాబెర్రీస్, టమాటో, జామ, ఉసిరి వంటి వాటిలో లభిస్తుంది. విటమిన్-డి : శరీరంలో కాల్షియం పెరుగుదలకు అవసరమైన 'డి' విటమిన్ మహిళల ఆరోగ్యానికి అత్యంత అవసరం. వయస్సుపైబడే కొద్దీ కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు వంటివి రాకుండా ఉండేందుకు విటమిన్-డి తీసుకోవటం అవసరం. ఇంటిపట్టునే ఉండే గృహిణు ల్లో ఈ విటమిన్ ఎక్కువగా లోపిస్తుంది. అలాంటి వాళ్లు రోజుకు కాసేపు ఎండలో ఉండటం అవసరం. విటమిన్-బి3 : కణాల పనితీరు, పోషకాలను గ్రహించటంలో, నాడీ వ్యవస్థ పనితీరులో 'బి3' విటమిన్ కీలకం. ఇది ట్యూనా చేపలు, వేరుశెనగలు, పుట్టగొడుగులు, గోధుమలు, పాలు, గుడ్లు, బీన్స్ వంటి వాటిలో ఉంటుంది.

# నాటు సారా పై మెరుపు దాడులు

**- 18 లీటర్ల నాటు సారా స్వాధీనం**
**- ఇద్దరు అరెస్ట్,మరో వ్యక్తి పై కేసు నమోదు**



**అనకాపల్లి / విమాడుగుల , ఆగస్టు 10 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా సహాయ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎస్.రవికుమార్ వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. సురేష్ పర్యవేక్షణలో వి. మాడుగుల స్టేషన్ సిఐ యల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో మాడుగుల స్టేషన్ సిబ్బంది మరియు అనకాపల్లి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సంయుక్తంగా దాడులు చేసి వి. మాడుగుల మండలం బిళ్ళలపాలెం గ్రామ శివారులో మెరుపు దాడులు చేసి నాటుసారా అమ్ముతున్న అల్లూరి జిల్లా పాడేరు మండలం అర్జాపురం గ్రామానికి చెందిన కొర్రా దేవి మరియు జోడు చిన్నబ్బాయిలను అరెస్ట్ చేసి 18 లీటర్ల నాటు సారా స్వాదీనం చేసుకొని సదరు వ్యక్తులను రిమాండ్ తరలిస్తున్నట్లు మాడుగుల ఎక్సైస్ సీఐ ఉపేంద్ర తెలిపారు. విచారణలో సదరు నాటుసారా పాడేరు మండలం వంట్లమామిడి గ్రామానికి చెందిన వ్యక్తి సరఫరా చేస్తున్నట్టు తెలియజేసాడనీ. సదరు నాటుసారా సరఫరాదారుడిపై కేసునమోదు చేసి త్వరలో అరెస్ట్ చేయుడం జరుగుతుందనీ. ఈ దాడుల్లో ఎస్ఐలు పి. గిరి,కే. శ్రావణి, హెచ్ సి నాయుడు కానిస్టేబుళ్లు కిరణ్, ఆనంద్ కనకరాజు పాల్గొన్నారు.